www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 16 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 286 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎం ఎల్ సీ లు, ఏమ్మెల్యే లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం వారు పాతబస్తీలోని చారిత్రాత్మిక భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య ,సి అంజిరెడ్డి లు అలాగే వారితో బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ ,కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల సూచనలు-సలహాలు తీసుకుంటా

- సీఎం రేవంత్ రెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:** ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన అంశాల ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ

### ఉభయ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలు



పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. "గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం. గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం. అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన" అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం.

తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు,

2 లో..



## టీబీ పేషెంట్స్ కి ఉచితంగా పౌష్టికాహారం

- సి ఎస్ ఆర్ నిధులను అందజేసిన తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ .
- టీబీ పేషెంట్లకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ .

**హైదరాబాద్ వెలుతురు మార్చి 15:** తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ( సర్జికల్ ఐటమ్స్ మ్యానుఫ్యాక్చర్స్ ) ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు ఫుడ్ కిట్స్ (ఫుడ్ బాస్కెట్) లను

2 లో..



2 లో..

## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలి

- బీఆర్ ఎస్ శాసన సభా పక్షం
- స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి

## జర్నలిస్టులు మంచిని మంచిగా , చెడును చెడుగా రాయాలి

- శాసన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్,

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:** మహిళా జర్నలిస్టులు పెట్టిన వీ డియోను సభ ముందు

2 లో..



## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహాయం చేస్తోంది

- బీజేపీ ఎంఎల్ఏ ల మీడియా అడ్రెస్స్
- పాల్వాయి హరీష్ బాబు, పాయల్ శంకర్, ధనపాల్ సూర్యనారాయణ.



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:** పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర అభ్భిద్ధికి కేంద్రం సహాయం లేదు అని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదం అన్నారు, ఢిల్లీ

2 లో..

## ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్ దే

### అసెంబ్లీలో హరీష్ రావు చిట్ చాట్ కామెంట్స్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:** పదేళ్ల సీఎంగా ఉన్న కేసీఆర్ చావును రేవంత్ రెడ్డి కోరుకున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు అని అందుకే సీఎం స్పీచ్ ను బహిష్కరించామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు,ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు,కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ నిర్లక్ష్యం



వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని హరీష్ రావు ఆరోపించారు,299 టిఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు.తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి.299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారు,ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్ దే అని హరీష్ రావు చెప్పారు,ఢిల్లీలో రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లి ఎందుకు ఒప్పుకొని వచ్చారు,పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నావు అని ఆయన మండిపడ్డారు,తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదు. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపచేశామనీ ఆయన చెప్పారు,తెలంగాణ కోసం మేము ఆ రోజు 6 మంత్రి

2 లో..

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం



**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని

2 లో..

## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి



- కడపలో మహానాడులో మహిళలే కీలకం
- తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన

**భీమవరం,మార్చి15( వెలుతురు):** ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో

2 లో..

## జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదే

- అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు
- ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి,మార్చి15( వెలుతురు):** భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయ పడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ హిందీని అమలు చేయనప్పుడు..

2 లో..



# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...దక్షిణాధికి అన్యాయం జరుగుతుంది?
- కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి
- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?
- 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?
- హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర
- ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....



**కరీంనగర్ వెలుతురు మార్చి 15:** తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాదించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు.

శనివారం రోజున కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## టీబీ పేషెంట్స్ కి ఉచితంగా పౌష్టికాహారం

అందించేందుకు అసోసియేషన్ తరఫున 25 లక్షల రూపాయల ని ఎస్ ఆర్ ( CSR )నిధులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కలిసి అందజేశారు. తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అందించిన సి ఎస్ ఆర్ నిధులను పెద్దపల్లి జిల్లాలోని టీబీ పేషెంట్లు కు ఆరు నెలల పాటు ఉచితంగా పౌష్టికాహారం అందించేందుకు ఖర్చు పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో టీబీ పేషెంట్లకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఉచితంగా అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, TGMSIDC ఎండీ హేమంత్, తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఫణి కుమార్, సభ్యులు జ్ఞానేశ్వర్, శ్రీధర్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:**

సూర్యాపేట బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని శని వారం నాడు బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది,స్పీకర్ పట్ల సీనియర్ శాసన సభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదని తెలిపారు,సస్పెన్షన్ పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ కానీ, సస్పెన్షన్ కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి వివరణ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ఆరోపించారు, సస్పెన్షన్ పై నిర్ణయాన్ని పునర్ పరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేసిన బీఆర్ఎస్ శాసనసభా పక్షం. ఈ కార్యక్రమంలో హరీశ్ రావు, కమలాకర్, తలసాని శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, వివేకానంద, కౌశిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## జర్నలిస్టులు మంచిని మంచిగా , చెడును చెడుగా రాయాలి

చూడండి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, ఆయన శాసన సభలో మాట్లాడుతూ అది పనిష్మెంట్ అని భావించి ఒకవేళ పల్లా రాజేశ్వర్ రెడ్డి అలాంటి విడియో పెట్టి ఉంటే ,ఆ విడియో కూడా సమర్ధిస్తే ఎలాంటి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారో అర్థం అవుతుందని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ అనుభవం కావాలా..? అనుభవం గురించి మాట్లాడుతున్నార అంటూ మండిపడ్డారు,14 నెల్లలో మొత్తం అణిచివేతకు గురి అయ్యాం అంటున్నారు,ప్రజాస్వామ్యం లేదు అంటున్నారు, మేము ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఏం చేశామని మంత్రి ప్రశ్నించారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ స్వంత పత్రికలు ,స్వంత టీవీ లు ఏనాడు పెట్టుకోలేదన్నారు, జర్నలిస్టుల మీద విశ్వాసం ఉంది.మంచిని మంచి రాయాలి చెడును చెడు రాయాలని మంత్రి సూచించారు,భాష ను మీరు చూడాలి.వారికి మద్దతుగా మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు,

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహాయం చేస్తోంది

లో మా నాయకులతో దోస్తీ చేస్తున్న సీఎం ఇక్కడికి వచ్చి మమ్మల్ని తిట్టే పని పెట్టుకున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు, మహాలక్ష్మి పథకం అమలు జరగలేదని హరీష్ బాబు తెలిపారు, ఎంఐఎం ఎంఎల్ఏ అక్బరుద్దీన్ మాట్లాడగానే సీఎంకి ఎక్కడలేని జోష్ వస్తది. ముఖ్యమంత్రి 3 గంటల పాటు తిండి తినకుండా టాయిలెట్ కి కూడా పోకుండా మాట్లాడారు. పది సంవత్సరాలు టీఆర్ఎస్ తో అంటకాగిన ఎంఐఎం వాళ్ళు ఇప్పుడు కాంగ్రెస్ సంక ఎక్కారని హరీష్ బాబు తెలిపారు,

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

అలాగే పాయల్ శంకర్ మాట్లాడుతూ రుణ మాఫీ జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది అబద్ధం అని అన్నారు, రుణమాఫీ కానీ రైతులు దీని మాట్లాడదా? 317 జీ వో వల్ల తెలంగాణ ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతుంటే దాని గురించి ఒక్క మాట లేదన్నారు,ఒక్కడ బీజేపీ మాకు సహకారం కేంద్రం నుండి లేదు అని మీటింగ్ లలో చెప్పే ముఖ్యమంత్రి సభలోనే ఒప్పుకున్నారు.ఆర్ ఆర్ ఆర్ , వరంగల్ ఎయిర్పోర్ట్ ఇంకా చాల అభివృద్ధి పథకాలకు కేంద్రం చాలా సహాయం చేసిందని పాయల్ శంకర్ తెలిపారు,

**బీజేపీ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

మరో బీజేపీ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ గవర్నర్ ద్వారా చాల అబద్ధాలు చెప్పించిది ఈ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు,ఎంఐఎం ఓవైసీ అడిగిన మరుక్షణం అసెంబ్లీ లోనే చీఫ్ సెక్రటరీ లకు అదేశాలు ఇచ్చారు సీఎం మాకు ఒకటే అనుమానం. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనుకుంటున్నారా లేక ఎంఐఎం కి ముఖ్యమంత్రి అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు,సీఎం కు రోజు రోజు కీ అబద్ధాలు చెప్పడం లో మాస్టర్ డిగ్రీ ఇవ్వవచ్చు అని ధన్ పాల్ సూర్య నారాయణ తెలిపారు,

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తది ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

## ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్ దే

పదవులు వదులుకున్నాం.ఉత్తమ్ చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని ఆరోపించారు,ఆ తర్వాత శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు,సెక్షన్ 3ని సాధించింది కేసీఆర్. 573 టిఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది మేము.ద్రోహ చరిత్ర ఉత్తమ్ ది. త్యాగ చరిత్ర బీఆర్ఎస్ ది అని హరీశ్ రావు పేర్కొన్నారు,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని చెప్పారు,నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారనీ ఆయన చెప్పారు,కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మంకి నీళ్లు ఇవ్వగలిగామనీ చెప్పారు,హుజూర్ నగర్ ని ముంపుకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారు.పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు,

# ప్రజా ప్రతినిధుల సూచనలు-సలహాలు తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి..)

సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమాలను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి వివరించారు.

మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యం చేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు.

విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు,ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసుకున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు.విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రి తో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏఏ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు.హైదరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి 20 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు.2022 లో ఉభయ సభల్లో గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు.రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ.రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

(మొదటి పేజీ తరువాయి..)

బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే....

రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ....

రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్ ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ.... జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము లేదు. లేనిపోని సమస్యలను సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ..... హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు. దనిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండ్స్ ÷ట్ చేయటం. నేన్స్ ÷ట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని' చెప్పారు.

## జన జీవనంలోకి మావోయిస్టులు

***భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు***

**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి15( వెలుతురు):** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్?పీఎఫ్? సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈరోజు మాకు ముఖ్యమైన రోజు. 64 మంది మావోయిస్టులు వారి ఉద్యమాన్ని వదిలేసి, జన జీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఇస్తున్నాం. మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదే

దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చన్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషాపరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణ మాఫీ కాలేదు

● బీజేపీ ఎమ్మెల్యే, పాయల్ శంకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:




రాష్ట్రంలో 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదనీ బీజేపీ పార్టీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు 317 GO వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు,కనీసం సీఎం ఈ అంశంపై మాట్లాడటం లేదనీ చెప్పారు,కాంగ్రెస్ పార్టీ నైజం ఈరోజు అసెంబ్లీలో బయట పడిందని పాయల్ శంకర్ ఆరోపించారు , రాష్ట్రానికి అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు ఇస్తుందని ముఖ్యమంత్రే వివరించారని తెలిపారు రాష్ట్రంలో ఉన్న సమస్యలపై,కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

# శాసన మండలి చైర్మన్ గుత్తా ను కలిసిన ఎం ఎల్ సీ సత్యం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు హైదరాబాద్ బ్యూరో మార్చి 15:

ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శనివారం నాడు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు, ఎమ్మెల్సీ సత్యం వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు ఈటి నరసింహ ఉన్నారు, ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సభ సంప్రదాయాల ప్రకారం నడిచి, ప్రజల సమస్యలను తెలుసుకొని సభలో మాట్లాడాలని సూచించారు.

# సోషల్ మీడియాను మంచి కోసం వాడాలి

- మంత్రి సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:

సోషల్ మీడియా మంచి కోసం వాడితే మహత్తరమైన సాధనం. కానీ, దాన్ని అబద్ధాలు, మార్ఫింగ్, బాడీ షేమింగ్ కోసం వాడటం దారుణమనీ రాష్ట్ర మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు,ఆమె శాసన సభలో మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో ఎదగడం ఇంత కష్టమా? అని ప్రశ్నించారు,అలాగే బిఆర్ఎస్ పార్టీ అబద్దాలతో, బురద చల్లే రాజకీయాలతో నడుస్తుందనీ మంత్రి మండిపడ్డారు,నిజం ఎప్పటికైనా గెలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొందరు సోషల్ మీడియా ముసుగులో అనేక సమస్యలను సమాజంపై రుద్దుతున్నారని విమర్శించారు, సోషల్ మీడియాను మంచికి వాడుకోవడం ద్వారా ప్రజలకు సమాజానికి మేలు జరుగుతుందని కానీ కావాలని తప్పుడు ప్రచారాన్ని చేయడం సరికాదన్నారు,

## వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

● అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

హైదరాబాద్,మార్చి15( వెలుతురు):

తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు.

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

● చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
● జర్నలిజం ముసుగులో విషసంస్కృతి
● సమాజానికి చీడపురుగులా తయారైయ్యారు
● ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?
● వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది
● ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం
● లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుంది
● మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి15( వెలుతురు):

రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం. తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యర్తలకు తెలిస్తే బట్టలూడదీ రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే......

"పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ది అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇది మంచిదా అధ్యక్ష. తెలంగాణ ఇలాంటి సంప్రదాయం ఉందా అధ్యక్ష. తెలంగాణ ఉద్యం పీక్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. వీటిని క్షమించే సమస్య లేదు. చంద్రశేఖర్ రావు వినండి మీ పిల్లలకు చెప్పండి. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్ తరాలకు ఇవ్వదలుచుకోలేదు. ఇక్కడనే ఉప్పుపాతరేయదలుచుకున్నాను. ఎవర్నీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా విమర్శించండి. సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. గౌరవిస్తాం. దీనిపై చర్చ జరగాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ముందుకు రావాలి. జర్నలిస్టు అనే పదానికి అర్థమేంటో ఇవ్వండి.... ఆలిస్టు కూడా ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వాళ్లు ఇలాంటి తప్పులు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోళ్లు జర్నలిస్టు కాదు. వాళ్లను క్రిమినల్‌గానే చూస్తాం. ఆ క్రిమినల్స్‌ను ఎట్లా జవాలు చెప్పాలో అట్లానే చెబుతాం. ముసుగేసుకొని వస్తే ముసుగు ఊడబీకి బట్టలూడదీసి కొడతాం. తమాషా చేయొద్దు. అన్నిచట్టపరిధిలోనే చేస్తాం. చట్టాని ఎక్కడా దాటబోం. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది.విశృంఖలత్వాన్ని ఆపాలి. తెలంగాణ సమాజానికి చీడపురుగులా మారుతుంది. దాని నియంత్రణకు చట్టం చేద్దామని అన్నారు.

# 15నెల్లో రెండుసార్లు హాజరు

● 57లక్షల జీతం మాత్రం జమ
● కెసిఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
● సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
● రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బిఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్,మార్చి15( వెలుతురు):




15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అ÷-దదె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఎ÷-లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# పసుపసు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

● కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,మార్చి15( వెలుతురు):



పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రో÷-డడెక్కి ధర్నాలు కూడా చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం..

## దక్షిణాది తురుపుముక్క పవన్ కళ్యాణ్ !

జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించచన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్నష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు.

ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు.

'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్యాది రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని ఇలా చెబుతూ పోతుంటే...ఆయన ధృడసంకల్పాన్ని చూడవచ్చు. ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజకీయంగా విభేదించినా పవన్ కళ్యాణ్ దక్షిణ భాతర దేశంలో మరో అద్భుతమైన నేతగా నిలబడతారనడంలో సందేహం లేదు.

# మరో వారం రోజుల్లో ఐపిఎల్

- వేసవిలో మజా ఇవ్వనున్న టోర్నీ




**ముంబై,మార్చి15( వెలుతురు):**

క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్షంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, ÷-లగెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా టైటిల్‌పై కన్నేసింది. కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ రెండు విభాగాల్లోనూ సమతూకంగా కనిపిస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, కమిందు మెండిస్‌లతో హైదరాబాద్ బలంగా ఉంది.

# మరో దుందుడుకు చర్య దిశగా ట్రంప్?

- 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే యోచన



**వాషింగ్టన్,మార్చి15( వెలుతురు):**

ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అ÷-గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయ నున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

# సునీతా విలియమ్స్‌కు లైన్ క్లియర్

- రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్



**వాషింగ్టన్,మార్చి15( వెలుతురు):**

మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్షకేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ ప్రయోగం చేపట్టారు. డ్రాగన్ క్యాప్సుల్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన వారిలో అన్నె మె÷-లకెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ వ్యోమగాములు ఉన్నారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారు లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకురావడానికి పలు అవాంతరాల దాదాపు తొమ్మిది నెలల తర్వాత నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కు పంపించారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం



కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## యూ ట్యూబర్ హర్షసాయిపై సజ్జనార్ ఫైర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:**

యూ ట్యూబర్ హర్షసాయిపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఫైరయ్యారు. హర్షసాయి మాట్లాడిన ఓ వీడియో షేర్ చేస్తూ. 'చేస్తున్నదే తప్పు.అదేదో సంఘ సేవ చేస్తున్నట్టు ఎంత గొప్పలు చెప్పుకుంటున్నాడో. బుద్దుందా అసలు! . వీళ్లకు డబ్బే ముఖ్యం, డబ్బే సర్వస్వం. వెంటనే ఈ బెట్టింగ్ ఇన్ఫ్లుయెన్సర్లను అన్ఫాలో చేయండి. ఆన్లైన్ బెట్టింగ్ భూతాన్ని అంతమొందించడంలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి' అని తెలంగాణ రాష్ట్ర టీజీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు, అలాగే ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా అనేక మంది యువకులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు అంటూ సజ్జనార్ ఆవేదన వ్యక్తంచేశారు, ఇది సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కనుగొనాలని సూచించారు, అయితే యూట్యూబ్ ద్వారా మీరు మంచి చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన ట్వీట్ చేశారు.

## బహుజనులకు రాజ్యాధికారాన్ని దగ్గర చేసిన మహనీయుడు కాన్షీరామ్

- **కాన్షీరాం స్ఫూర్తితో తెలంగాణలో బహుజనుల రాజ్యాధికారం స్థాపిస్తాం.**



జాజుల లింగంగౌడ్
**హైదరాబాద్ వెలుతురు మార్చి 15:**

బహుజనులకు రాజ్యాధికారాన్ని దగ్గర చేసిన మహనీయుడు కాన్షీరాం గారి 91వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలోని చమార్ కులంలో జన్మించిన కాన్షీరామ్ బీఎస్సీ చదివి రక్షణ శాఖలో ఉద్యోగం చేసే వారని,1965 లో అంబేద్కర్ జయంతి నాడు సెలవు ప్రకటించాలని చేపట్టిన ఆందోళనతో ఆయన ఉద్యమ జీవితం ప్రారంభమైందని లింగంగౌడ్ అన్నారు. రాజ్యాధికారమే మాస్టర్ కీ అన్న అంబేద్కర్ మాటలను ఆదర్శంగా తీసుకొని 1984లో బహుజన సమాజ్ పార్టీ స్థాపించి బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించడంలో విజయం సాధించారు.అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజలను బహుజన ఉద్యమం వైపు మలచిన గొప్ప వ్యక్తి కాన్షీరామ్. కాన్షీరామ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఏకమై బహుజనుల రాజ్యాధికారం కోసం పనిచేయాలి. ఈ కార్యక్రమంలో దరువు రమేశ్,మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్, జై భీమ్ ఆర్మీ నాయకులు ఎర్రబెల్లి నరేష్,శివ గోపాల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ ఐఏఎస్ ను నియమించాలి.



- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 15:**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శిగా ఉన్న శాంతికుమారి వచ్చే నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న దరిమిలా నూతన సీఎస్ గా బలహీన వర్గాలకు చెందిన వారిని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సంక్షోభంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ

- **అర కొర నిధులతో కొట్టు మిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్శిటీలు**
- **బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం తగ్గకుండా నిధులు కేటాయించాలి**
- **బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంజమూరి రఘునందన్,**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 15:**



రాష్ట్రంలో గత పదేళ్లుగా పాలించిన పాలకులు ప్రభుత్వ విద్యను ధ్వంసం చేశారు. మేం అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ధ్వంసం అయిన విద్యారంగాన్ని గాడిలో పెడుతామనీ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించింది. ఇది విస్మయం కలిగించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కొద్ది రోజుల్లో ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్ లోనైనా తామే ఇచ్చిన హామీ మేరకు 15 శాతం తగ్గకుండా విద్యకు బడ్జెట్ కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వము విద్యారంగంపై దృష్టి సారించడంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు అసెంబ్లీలో చర్చించాలనీ వారికి బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ మంత్రి లేకుండా పదిహేను నెలల పాలనా కొనసాగుతున్నదని ఇది అత్యంత విచారకరం అని వారన్నారు.

## హయత్ నగర్ రాచ కాలువ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వెలుతురు, హయత్ నగర్, మార్చి 15:**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాచకాలువ సర్వే మరియుపునరుద్ధరణపైఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం నాడు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హయత్ నగర్ మండల రెవెన్యూ అధికారి (ఎం.ఆర్.ఓ) జానకి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ శుక్లజ్, అసిస్టెంట్ ఇంజినీర్ సతీష్, సర్వేయర్ జ్యోతి మరియు హయత్ నగర్ లోని పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాచకాలువ యొక్క చారిత్రక ప్రాముఖ్యతనువివరించారు. నిజాం కాలంలో తుర్కయంజాల్ మసాబ్ చెరువు నుండి హయత్ నగర్ కుమ్మరి కుంట వరకు రైతుల పొలాలకు నీరు అందించేందుకు ఈ కాలువ నిర్మించబడింది. ప్రస్తుతం, తుర్కయంజాల్, ఇంజాపూర్, సాహెబునగర్ కలాన్, హయత్ నగర్ గ్రామాల మీదుగా ప్రవహించే ఈ కాలువ పలు చోట్ల ఆక్రమణలకు గురైంది. కాలువ పక్కన బహుళ అంతస్తులు, గ్రామ పంచాయతీ వెంచర్లు నిర్మించబడటం వల్ల, కొన్ని చోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కాలువను తమ వెంచర్లలో కలిపేసుకున్నారు. 2020-2021 లో ఈ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు నీరు పోయే దారిలేక అనేక కాలనీలు ముంపుకు గురయ్యాయి. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు నివారించేందుకు, రాచకాలువను పునరుద్ధరించడం అత్యవసరమని సుధీర్ రెడ్డి తెలిపారు. అధికారులను వారంలో సర్వే పూర్తి చేసి, హద్దులు ఏర్పాటు చేయాలని, తద్వారా రాచకాలువ ద్వారా వరద నీరు ప్రవహించి చెరువుల్లోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, గాయత్రి నగర్ ఫేస్ 4 అధ్యక్షులు గౌరీశెట్టి మనోజ్, శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, శ్రీ పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు తెరేటిపల్లి శ్రీశైలం, గాయత్రి నగర్ ఫేస్ 3 అధ్యక్షులు రాజుగౌడ్, క్రిస్టల్ విల్లాస్ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీ గాయత్రి నగర్ అధ్యక్షులు సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో కుష్టి వ్యాధి బాధితుల గుర్తింపు ఉద్యమం

- **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. బి. వెంకటేశ్వర్ రావు**
- **జిల్లాలో ఈ నెల 17 నుంచి 30 వరకు జరగనున్న కుష్టి వ్యాధి బాధితుల గుర్తింపు కార్యక్రమం**

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 15:**




రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, శివరాంపల్లి కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జరిగింది . ఇందులో భాగంగా, కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమం, LCDC-25 కార్యక్రమం పై జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం, వర్క్ షాప్ నిర్వహించబడినది.ఈ కార్యక్రమం గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మార్చ్ నెల 17 వ తేది నుండి 30 వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు ,ఈ రోజులలో ఆశ కార్యకర్తలు ఉదయం 9 గంటల లోపు ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి అందరిని లేప్రోసివ్యాధిలక్షణాలకోసం పరీక్షలు చేస్తారని చెప్పారు, అనుమానం ఉన్నవారిని దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని చెప్పారు. ప్రతీ ఒక్కరు అంకిత భావంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, డా. పాపా రావు గమాట్లాడుతూ వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు. జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమంలో ప్రతీ రోజు, సర్వే చేసే విధానం, రిపోర్టు తయారు చేసే పద్ధతి వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రోగ్రాం అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, వైద్యాధికారులు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన లెప్రసీ నోడల్ పర్సన్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఏపీపీ నియామకాల్లో రిజర్వేషన్లను పాటించాలి

- బొడ్డు భిక్షపతి గౌడ్

- **టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను కలిసిన న్యాయ వాదులు**
- **సీఎం రేవంత్ రెడ్డి తో కలిపిస్తా: మధు యాష్కీ గౌడ్**

**వెలుతురు, హయత్ నగర్,మార్చి 15:**



అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకలలో సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు బిసి లకు 42% రిజర్వేషన్ ను పాటించాలని హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ కోరారు,తెలంగాణ లోని అన్ని కోర్టులలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకాల లో సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు బిసి లకు 42% రిజర్వేషన్ ను కలిపించాలని కోరుతూ శని వారం నాడు కాంగ్రెస్ పార్టీ ఎల్ బి నగర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్, ఎక్స ఎంపీ మరియు టీపీసీసీ క్యాంపైన్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మధ్యే జరిగిన జీపీ మరియు ఏజీపీ నియామకల లో ఇతర పార్టీ లకు సంబందించిన వారిని మరియు రిజర్వేషన్ లను పాటించకుండా నియమించడం జరిగిందని భిక్షపతి గౌడ్ ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ కు వివరించారు,కావున జరగబోయే నియామకలలో నైనా కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా ఉన్న వారికి పదవులు ఇచ్చే అవకాశం కల్పించాలని వారు మధు యాష్కీ గౌడ్ ను కోరారు,సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు బీసీ లకు 42% రిజర్వేషన్ పాటిస్తూ నియమించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తనను కలిసిన వారితో మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి తెలవకుండా కొంత మంది అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారని, ఈ విషయాలను సీఎంని కలిసి వివరిస్తానని, అదే విధంగా లీగల్ సెల్ సభ్యులకు సీఎం తో మీటింగ్ ను ఏర్పాటు చేయించి కాంగ్రెస్ పార్టీ న్యాయవాధులకు మరియు కాంగ్రెస్ పార్టీ బిసి న్యాయవాధులకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మరియు హయత్నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వినర్ దాసరి శ్రీనివాస్, చలిచిమల మోహన్ మరియు ఇతర లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు,

## రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ను మరింత బలోపేతం చేస్తాం

- సీపీ సుధీర్ బాబు (ఐపీఎస్)

**ఘనంగా ఆర్.కె.ఎస్.సి నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:**






రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ శని వారం నేరేడ్ మెట్ రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీల ప్రతినిధులు మరియు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్.కె.ఎస్.సి ని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను మరియు విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు మరియు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ గారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ఫ్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.కె.ఎస్.సి జనరల్ సెక్రటరీ రఘువీర్ సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. రాజంబాల్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన బ్యాలెన్స్ షీట్ను చదివి వినిపించారు. జాయింట్ సెక్రటరీలు ఈ సంవత్సరం ఆర్.కె.ఎస్.సి సంస్థ తరఫున చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఆర్కేఎస్సీ వైస్ ఛైర్మన్ పి సుధాకర్ డివిఎస్ ల్యాబ్ , ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు: సేఫ్టీ %ఒ% సెక్యూరిటీ ఫోరమ్:, శ్రీ వాసుదేవ్ రావు – గ్రూప్ డైరెక్టర్ సీడీసీ స్విస్ట్ , ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ మిస్టర్ శివ కరాడి సాప్ సీనియర్ కన్సల్టెంట్ ఇన్ఫోసిస్, ట్రాఫిక్ ఫోరమ్ శ్రీనివాస్ శ్రీనివాస టూర్స్ %ఒ% ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్:మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఇరువురు వ్యక్తులు అరెస్ట్

- సీఐ నాగరాజు గౌడ్

**వెలుతురు, హయత్ నగర్, మార్చి 15:**

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లుగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ పల్సా నాగరాజు గౌడ్ తెలిపారు, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంజాపూర్ రోడ్డు లో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు, అయితే పోలీసులకు అనుమానంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆటో లో కనిపించారు, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ఆటో ఉన్న ప్రభుత్వ పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, కాగా పోలీసులు ఆటో లోంచి 7 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు, అయితే బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న స్థానిక బంజారా కాలనీ వాసులు రాము,శ్రీను లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి , ఆటో ను సీజ్ చేసినట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ పల్సా నాగరాజు గౌడ్ తెలిపారు,



# టేస్ట్ లో మేటి.. 'సలీంభాయ్ దహీవడ'



- ఒక్కసారి టేస్ట్ చేస్తే 100సార్లు రావాల్సిందే....
- రంజాన్ మాసంలో సలీం బాయ్ దహీవడకు అంత ప్రాధాన్యత..
- మలక్ పేట హైటెక్ గార్డెన్ సమీపంలో ఉన్న సలీంభాయ్ దహీవడ దుకాణం....

**వెలుతురు, హైదరాబాద్ మార్చి,15 :** నగరంలో హలీం ఎంత ఫేమసో దహీవడ కూడా అంతే ఫేమస్. ఉపవాస దీక్షలో ఉండే ప్రతి ముస్లీం సోదరుడు తప్పనిసరిగా దహీవడను టేస్ట్ చేయాల్సిందే. ఎక్కడ టేస్టీగా ఉంటుందో అక్కడకు వెళ్లి మరీ దహీవడను ఆరగిస్తారు. ఉపవాస దీక్షలు ఉన్న ముస్లీంలు సాయంత్రం నమాజ్ చదివిన వెంట నే నేరుగా హలీం దుకాణాల దగ్గర కు వెళ్తారు. హలీం తిన్న వారు తప్పనిసరిగా దహీవడను కూడా టేస్ట్ చేస్తారు. మరీ ఈ రంజాన్ మా సంలో దహీవడకు అంత ప్రాధాన్య త ఉంటుంది. అంతటి ప్రాధాన్యత గల దహీవడను గత 26 సంవత్స రాలుగా తయారు చేస్తూ ముస్లీం సోదరులకు మాత్రమే కాకుండా అందరికి కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నడు సలీంభాయి. గతంలో అంబర్ పేట గోల్నాకలోని జిందాతిలస్మాత్ ఖారా?న వద్ద ఉన్న మసీదు దగ్గర బండిపై దహీవడ దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని రంజాన్ మాసంలో విక్రయించే వా డు. ఇక్కడ




హలీంకు ధీటుగా సలీంభాయి దహీవడ...



22సంవత్సరాలు దహీ వడను చిన్నపాటి బండిపై పెట్టి విక్రయించేవాడు. ప్రస్తుతం మలక్ పేట హైటెక్ సిటీ గార్డెన్ రోడ్డులో వుంటోంకి మసీదుకు ఎదురుగా గత నాలుగేళ్లుగా ఈ దహీవడ బండిని నడిపిస్తున్నాడు. అతను చేసే దహీవడ అంటే చాలు సాయంత్రం కాగానే వందలాది మంది అక్కడకు చేరుకుంటారు. హలీంకు ధీటుగా అమ్మకాలు కొనసాగిస్తున్న సలీంభా యి దహీవడ' చుట్టుపక్కల ఫేమస్ గా మారింది.

రంజాన్ మాసంలో అభించే హలీంకు ధీటుగా సలీంభాయి దహీవడ ఉంటుంది. దహీవడ అంటే ఇలా ఉండాలి అనేలా సలీంభాయి చేసిన దహీవడ ఉంటుంది. స్వచ్ఛమైన పెరుగు, బేసని పిండితో తయారు చేసే దహీవడలో టమాటా, ఖీరా, క్యారెట్, మిర్చి, కాలిమిర్చి, కోతిమీర తదితర సలాద్ను ఉంచుతాడు. దీంతో దహీవడకు మంచి రుచి వస్తుంది. ఇక్కడి దహీవడరుచిచూసినవారు తిరిగి అక్కడికి వెళ్లకుండా ఉండలేరు. అంబర్ పేట, గోల్నాక, మలక్ పేట, ముసారాంబాగ్, దిల్ సుఖ్ నగర్ తదితర ప్రాంతాల నుంచి నిత్యం ఇక్కడికి వచ్చి రుచిచూస్తారు.

## దహీవడ సెంటర్ కు 26సం"రాల చరిత్ర...

1999 నుంచి అంటే గత 26 సంవత్సరాలుగా దహీవడను అమ్ముతున్న సలీంభాయి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రస్తు తం దహీవడను తయారు చేసి విక్ర యిస్తున్నాడు. రంజాన్ మాసంలో 36రోజుల పాటు అమ్మకాలు కొన సాగిస్తాడు. రంజాన్ మాసంలో దహీ వడను తయారు చేస్తూ మిగతా రో జుల్లో ఫుడ్ కేటరింగ్ నడిపిస్తున్నా డు. ప్రస్తుతం రోజుకు 1800 ప్లేట్ల దహీవడను అమ్ముతున్నాడు. దహీ వడ తయారీలో నాణ్యతను పాటిం చడమే రుచికి కారణం. ప్రతి ఏడాది ఇతను తయారు చేస్తున్న దహీవడ అమ్మకాలు పెరుగుతు న్నాయి. 1800 ప్లేట్లు అమ్ముతున్నాడంటే దహీవడ రుచి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లేటుకు రూ.45 చొప్పున దహీవడ ను విక్రయిస్తు న్నాడు. కేవలం రంజాన్ ఉపవా సదీక్షలు ఉన్నవారే కాకుండా మతా లకు అతీతంగా హిందూ, క్రైస్తవ సోదరులు కూడా ఇక్కడ దహీవడ ను కొనుగోలు చేసి తీసుకెళ్తుంటా రు. పార్సల్స్ రూపంలో ఎక్కువగా తీసుకెళ్తారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి ఒంటి గంట వరకు ఇ క్కడ విక్రయాలు సాగుతాయి.

## నాణ్యత పాటించడం వల్లనే గిరాకీ -సలీంభాయి



దహీవడ తయారీలో నాణ్యత పాలించడంతోనే గిరాకీ బాగా ఉందని సలీంభాయి తెలిపారు. నగరంలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చి తన దగ్గర దహీవడ తింటారని, పార్శల్ కూడా తీసుకెళ్తారని చెప్పారు. స్వచ్ఛమైన పెరుగుతో పాటు ఇందులో ఉపయోగించే దినుషులలో నాణ్యత పాటిస్తామన్నారు. దహీవడ తయారీ ఒక ఎత్తు అయితే సలాడ్ ఒక ఎత్తు అని పేర్కొన్నారు. టమాటా, క్యారెట్, కొత్తిమీర, మిరియాల పొడి తప్ప కుండా వాడతానని, అన్ని వస్తువు ల ధరలు పెరగినా నాణ్యతలో మా త్రం వెనకాడనని వివరించారు.

# చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం

- రాష్ట బడ్జెట్ లో చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించండి'
- చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసు...

**వెలుతురు, హైదరాబాద్ మార్చి15 :** త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో చేనేతల అభ్యున్నతికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీ య అధ్యక్షుడు చిక్కా దేవదా సు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రె స్ ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళ న కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంబంధిత వర్గాలకు మద్దతుగా శాసన మండలి సమావేశాల్లో మాట్లాడాలని.. బోడుప్పల్ ల్లోని



కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలి సి విజ్ఞప్తి చేసినట్లు శనివా రం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చేనేత సా మాజిక వర్గం పై ప్రభుత్వాలు వివక్షత చూపడం తగద న్నారు. చేనేత మగ్గాన్ని అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే క్షమా పణ చెప్పాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్త ఆందోళన జరుగుతున్నాయని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చేనేతకు రెండువేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి తక్షణమే అమ లు చేయాలని, ప్రకటించిన 33 కోట్ల రుణ మాఫీ వెంటనే అమలయ్యే విధంగా జీవో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 ఏప్రిల్ 17న టెస్కో మనుగడలో ఉండగానే కార్పొరేషన్లు ఏర్పాటు చేశార ని, సుదీర్ఘకాలంగా సొసైటీలు డైరెక్టర్లు పాలకవర్గాలతో కలకలలాడిన సంస్థను పాలకులు ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తు న్నారని దేవదాసు ఆవేదన వ్యక్తం చేశా రు. సొసైటీలకు చైర్మన్లు, ఆప్కోకు,టెస్కో కు డైరెక్టర్లు లేకుండానే కాలం వెళ్లదీస్తు న్నారని ఆ సొసైటీలు ఉన్నట్లా ? లేనట్లా? చేనేత, నేత సహకార సంఘాలు అవస రం ఉన్నదా? లేదా? తెలపాలని పాలకు లు ప్రభుత్వాలు కేవలం చేనేత సామాజిక వర్గం పట్ల ఎందుకు వివక్ష చూపిస్తున్నరో తెలపాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అ దేవిధంగా రాష్ట్రంలో మత్స్యకార, వ్యవ సాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నా యని అవన్నీ కొనసాగుతున్నప్పుడు చేనే త, నేత కార్మిక సహకార సంఘాలపై ఎం దుకు చిన్నచూపు చూస్తున్నారని ప్రభు త్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బల్లగీ త, కూరపా టి సుమలత, చింత కింది సుజాత, బొమ్మ నరేందర్ పాల్గొ న్నట్లు ఆయన వెల్లడించారు.

# కక్కిరేణిలో సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*18 డిమాండ్లతో గ్రామ సమస్యలపై కరపత్రం తీసిన సిపిఎం*

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 15** మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈరోజు సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ మరియు గ్రామ సమస్యలపై తీసిన కరపత్రాన్ని ఎర్రగడ్డ సెంటర్ లో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రజా చైతన్య పాదయాత్ర బృందం సభ్యులు. వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ, కక్కిరేణి గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ ,అధికారులు విఫలమయ్యారని.. నలదిక్కుల రోడ్లు ఉన్న బీటీ రోడ్లు లేవనీ బస్సు రావాలన్నా రోడ్డు బాలేదని కారణాలు వెతుకుతూ ఇన్ని రోజులు కాలయాపన చేశారని ,4 అంగన్వాడి కేంద్రాలకు మరియు మహిళా సంఘం,పోస్ట్ ఆఫీస్ కు స్థలము, భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని,
అలాగే కోటి 90 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ప్రారంభించలేదని, గంగాదేవి గుడి వద్ద బ్రిడ్జికి అదనపు ఖానా లేకపోవడం వల్ల రైతులు




ఇబ్బంది పడుతున్నారని అలాగే కక్కిరేణి , రంగమ్మ గూడెం మధ్య ఈదులగుపై కల్వర్టు కోసం గుణాలు వేసి వదిలేశారనీ,మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మెట్లు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలపై అర్జీ పెట్టే విధంగా గ్రామపంచాయతీ ముందు ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటుకు కృషి చేయాలని స్పెషల్ అధికారులు కోరారు.
ఈనెల 23 నుండి 28 వరకు 24 గ్రామాలు 132 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల మహిళలు , కార్మిక , కర్షక యువజన , విద్యార్థి ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య , చింతల నరేందర్ , నడిగోటి శీను , ఉపాధి కూలీలు యాదమ్మ , ధనమ్మ రేణుక జయమ్మ , పద్మ , నిర్మల ,మంగమ్మ , కేతమ్మ , అండాలు , భార్గవి రాధ మంజుల , అంజమ్మ , మల్లమ్మ , పోచమ్మ , లక్ష్మమ్మ , తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి కుమార్తె నిశ్చితార్థం..

- వేడుకల్లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు



**వెలుతురు,హైదరాబాద్ మార్చి 15:** బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు డు, నల్లకుంట నర్సింహబస్తీ అధ్య క్షుడు ఎం.భూపతినాథ్ సోదరుడి కుమార్తె నిశ్చితార్థం శనివారం ఫీర్జా దిగూడలోని పలణి కన్వెన్షన్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంక టేష్, మాజీ కార్పొరేటర్ దిడ్డి రాం బాబు, టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, టీపీసీసీ కా ర్యదర్శి అజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్. హరి నాథ్ రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, భూదాన్ సాగర్ రెడ్డి, సీహెచ్. ము రళీ కృష్ణ, రామ్మోహన్ రావు, శరత్ కుమార్, ప్రభుదాస్ తో పాటు వివి ధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని వివాహ బంధంతో ఒక్కటి కాబోయే దంపతులను ఆశీర్వదిం చారు.

# మొకిల కేకే ఫుడ్ కోర్ట్ బిర్యానీలో ఈగలు

- విచ్చలవిడిగా, అక్రమంగా మద్యం అమ్మకాలు, పట్టించుకోని అధికారులు.
- పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ లాపై చర్యలు తీసుకోవాలి.






**శంకర్‌పల్లి వెలుతురు మార్చి 15** శంకర్ పల్లి మండల పరిధిలోని మొకిలలో ఉన్న కె కె ఫుడ్ కోర్టు రెస్టారెంట్‌లో ఆహార ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. కొండకల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆ రెస్టారెంట్ నుండి హెూం డెలివరీ ద్వారా బిర్యాని ఆర్డర్ చేసుకొని తినే సమయంలో అందులో ఈగలు కనిపించాయని ఆరోపించారు. ఈ ఘటనతో యువకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రత పాటించని రెస్టారెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. స్థానికులు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా కె కె ఫుడ్ కోర్టు లో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కేకే ఫుడ్ కోర్ట్ ఇన్చార్జి ఆధ్వర్యంలో అనేక గొడవలకు, కారకుడు అయ్యాడు. తనకు నచ్చని పార్టీ వాళ్లు ఎవరైనా వస్తే ఇష్టానుసారంగా ప్రవర్తించడం, వారిపైన గొడవలకు ప్రేరేపించడం ఇన్చార్జి నైజం. ఇకనైనా అధికారులు చర్య తీసుకొని ఆ డాబాను మూసివేయాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

# రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 15** బి ఆర్ ఎస్ వి తెలంగాణ శాసనసభ నుండి మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి అని, మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వాటిని వెనకకు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్, మాజీ బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేష్, సీనియర్ నాయకులు ఆవుల సత్తయ్య, మహేందర్ రెడ్డి, చింటూ, భగవంతం,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు
- బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్సిరాం జయంతి వేడుకలు



**చౌటుప్పల్, వెలుతురు మార్చి 15:** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం 91వ జయంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ పట్టణంలో పార్టీ మాండల అధ్యక్షులు మాధ రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు కత్తుల పరమేష్ ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు మస్కు ఉదయ్, నాయకులు గడ్డమీది బాబురావు, సుక్క సుదర్శన్, ఎర్రోళ్ల ఇస్తారీ, మాధ యాదగిరి, సయ్యద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

- పెండింగ్ సమస్యలపై మార్చి 16,17తేదీల్లో జిల్లా కేంద్రంలో వంటా వార్పు, ధర్నా జయప్రద చేయండి
- సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 15**
ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పియం శ్రీ మొబైల్ సెంటర్స్ మరియు నూతన జాతీయ విద్యా విధానంను తక్షణమే, ఉప సంహరించు కోరాలని, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట ఐసీడీఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్ కు అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో, వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కు గత ప్రస్తుత ప్రభుత్వ హామీలు కోర్టు తీర్పులు గ్రాడ్యూటీ, పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రయివేటీకరణలో భాగంగా పీఎం శ్రీ మొబైల్స్ అంగన్వాడి కేంద్రలని, నూతన జాతీయ విద్యా విదానం చట్టం తెచ్చింది. వీటి అమలులో భాగంగా పీఎం శ్రీ పథకాన్ని 28 జిల్లాల్లో 58కేంద్రాలను పేస్-1కింద ప్రారంభిస్తామని విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇది అమలు జరిగితే ఐసీడీఎస్ స్వతంత్రంగా ఉండదు. ఐసీడీఎస్ మూపడే పరిస్థితి వస్తుంది. వీటితో పాటు అంగన్వాడిల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 17,18 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే48గంటల ధర్నా, వంటా వార్పు కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,సీఐటీయ నాయకులు నకిరేకంటి రాము,అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత,సువర్ణ,వి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చింతకింది రాములు మృతి బాధాకరం

- ఉప్పల లింగ స్వామి





**వెలుతురు ,సంస్థాన్ నారాయణ పూర్, మార్చి 15:**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చింతకింది రాములు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5 వేల రూపాయలు హార్దిక సాయంను కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మారగోని శంకర్ గౌడ్, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆకస్మిక మృతి, పలువురు నివాళులు



**చౌటుప్పల్, వెలుతురు మార్చి 15:**



చౌటుప్పల్ మండలం లోని అరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన నిస్వార్థ నాయకుడు మునగాల దామోదర్ రెడ్డి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న చౌటుప్పల్ మండలంలోని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శనివారం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ మాజీ సర్పంచులు మునగాల తిరుపతిరెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, జాల మల్లేష్ యాదవ్, మునగాల మహిపాల్ రెడ్డి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, ఎన్నికల ఇంచార్జీ గోపనబోయిన మహేశ్ యాదవ్, జిల్లెల మాసిరెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, కొంతం వెంకట్ రెడ్డి, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైనా చర్య

- బేషరతుగా సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్...
- జహీరాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు...





**జహీరాబాద్ వెలుతురు మార్చి 15:**
మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు, కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మరియు స్థానిక శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ల పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గం పార్టీ నాయకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ధర్నా చేస్తున్న నాయకులను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేరుకేమో ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ ఆరు గ్యారంటీలు ఇస్తామని ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజల తరఫున మాట్లాడే మా పార్టీ శాసన సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి' అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సభలో ఉంటే మా ఆటలు సాగవని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని దెప్పిపొడిచారు. పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు, సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం, సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?' అని నిలదీశారు సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు బాస్కర్, పట్టణ మాజీ అధ్యక్షులు యాకుబ్,కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల , అనుషమ్మ , బిఆర్ఎస్వి అధ్యక్షులు రాకేష్ తాజా మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు, ఉద్యమకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలి

- ఝరాసంగం మండలంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు
- ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...
- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ...




**జహీరాబాద్ వెలుతురు మార్చి 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి, న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడుతాయని సూచించారు. కార్యక్రమంలో నిజజీవితంలో చట్టాల ఉపయోగం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి, న్యాయ వాదులు రుద్రయ్య స్వామి, సయ్యద్ షకీల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్లలో గంజాయిని తరలిస్తూ పట్టుబడిన నిందితులు

- కార్లలో అక్రమంగా తరలిస్తున్న 22 కిలోల గంజాయి పట్టివేత
- 5గురు నిందితుల అరెస్ట్, రెండు కార్లు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం



**చౌటుప్పల్, వెలుతురు మార్చి 15:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం ఎస్ఓటి టీం, లోకల్ పోలీస్ లు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన రెండు కార్లను ఆఫీ తనకి చేయగా అందులో 22 కిలోల నిషేధిత గంజాయి ప్యాకెట్లు కనిపించగా గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న స్విఫ్ట్ కారు, మహేంద్ర తార్ కార్లను ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి 22 కిలోల గంజాయిని, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రధనం ప్రకారం డ్రైవర్లుగా పని చేసే హైదరాబాదులోని బాలాపూర్ ఎర్రకుంటకు చెందిన మహమ్మద్ అలీముద్దీన్ (32), సంతోష్ నగర్ కు చెందిన అబ్దుల్ అసిఫ్ (26), మోసిన్ ఖాన్ (26), చంద్రాయన్ గుట్టకు చెందిన మహమ్మద్ అమీర్ (26), సంతోష్ నగర్ కు చెందిన ఎలక్ట్రిషన్ సయ్యద్ ఇస్మాయిల్ (24), ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి రెండు కార్లలో హైదరాబాదుకు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా తమకు అందిన పక్కా సమాచారం మేరకు వారిని పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

# కార్పొరేషన్ విలీన గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి

*బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్*

**కరీంనగర్ వెలుతురు మార్చి 15:**



కరీంనగర్ కార్పొరేషన్ విలీన గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో చింతకుంట, బొమ్మకల్, మల్కాపూర్, కొత్తపల్లి, గోపాలపూర్ గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులను నిలిపి వేయడం వల్ల వేలాది మంది ఉపాధి హామీ కూలీలు పనికి దూరం అయి బ్రతుకు భారంగా మారిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల అభివృద్ధి కార్పొరేషన్ లో విలీనం చేయడం ద్వారా జరుగదని ఆయా ప్రజల జీవన విధానంలో మార్పు రావడం, వారికి ఆర్థిక పరిపుష్టి కలుగడం ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల అన్ని రకాల పన్నులు పెరుగడం తప్పు ప్రజలకు ఒరిగేది ఏమిలేదని అన్నారు.ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన వేలాది మంది కూలీలు పనులను తీసివేయడం వల్ల ఆయా కుటుంబాలపై తీవ్ర ఆర్థిక ప్రభావం పడుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాడానికి చర్యలు తీసుకోవాలని లేనిపక్షం లో కూలీలలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సృజన్ కుమార్ హేచ్చరించారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

- అబ్రహం మాదిగ



**జహీరాబాద్ వెలుతురు మార్చి 15:**
ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాల్కల్ మండల ఇంచార్జి డి జైరాజ్ మాదిగ, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ సమన్వయంతో 4వ రోజు దీక్షను మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నవీన్ కుమార్, ఏం రత్నం దీక్ష సాక్షి న్యూస్ ఎడిటర్, అర్ నర్సి0ములు, పెన్ గన్ ఎడిటర్, జగన్ చట్టం న్యూస్ రిపోర్టర్ పారంభించారు. ఈ సందర్బంగా అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు.ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు.మార్చి 17 న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు.వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నేడు చేపట్టిన దీక్షకు గొల్ల లక్ష్మణ్ యాదవ్ సంఘం ఝరాసంగం అధ్యక్షులు, ముక్కన్ గారి మధులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో. టీంకు మాదిగ, ప్రేమ్ కుమార్, రవికుమార్, సుకుమార్, మాణిక్, సుమన్, నిర్మల్, సుదర్శన్, సురేష్, అరుణ్, సుమన్, లాలప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.




# డంపింగ్ యార్డు రద్దు కోసం ఆందోళన

- 39వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**సంగారెడ్డి,మార్చి15( వెలుతురు):**
39 రోజులుగా డంపింగ్‌యార్డు రద్దుపై ఆందోళనలు, నిరహారదీక్షలు చేస్తున్న సర్కారు స్పందించకుండా మౌనంగా ఉందని రైతు జేఏసీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ అధికారులు రాంకీ సంస్థచే ఏర్పాటు చేయిస్తున్న డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని చేస్తున్న రిలేనిరహారదీక్షలు గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారానికి 39వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో కానుకుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. నల్లవల్లిలో రైతు మహిళా సంఘాల సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. కొత్తపల్లిలో గ్రామయువకులు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం

- స్పీకర్ ను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దారుణం...
- ప్రజా సమస్యలపై గొంతెత్తడం నేరమా.!
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నదని...
- మాజీ టీఎస్ఎస్ సిసిడిసి చెర్మెన్ వై.నరోత్తం...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 15:** ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్ష సభ్యులను సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని మాజీ టీఎస్-ఎస్ సిసిడిసి చెర్మెన్ వై.నరోత్తం పేర్కొన్నారు. అధికార పక్షం యొక్క తప్పిదాలను అసెంబ్లీలో మాజీ మంత్రి, శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి ప్రజాసమస్యలపై గొంతెత్తి ప్రశ్నిస్తుంటే దాన్ని జీర్ణించుకోలేని అధికార పక్షం స్పీకర్ ని కించపర్చారని అసెంబ్లీ సమావేశాలనుండి బహిష్కరించడం అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజని పేర్కొంటూ వారు శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని వారి కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్పికర్ ను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తడం నేరమా.! అని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నదని పేర్కొన్నారు. గతంలో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడటం అధికార పక్షం దూరహంకారానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం కూడా నేరంగా భావించే అదికార కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేత కాక ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడటం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనమన్నారు. దమ్ముంటే ఇచ్చిన హామీలను అమలు చేసి మాటనిలబెట్టుకోవాలి...అంతేకాని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. జగదీష్ రెడ్డి సస్పెనస్ ను వెంటనే ఎతివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## మల్యాలలో రూ.1.02 కోట్లు.. గంగాధరలో రూ.1.21 కోట్ల వ్యయంతో నిర్మించిన


- సీసీ రోడ్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రోడ్లు
- బల్వంతాపూర్ కు భారీగా తరలివచ్చిన జనం
- బండి సంజయ్ తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానికులు
- ముత్యంపేటలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళ అర్పించిన బండి సంజయ్



**జగిత్యాల జిల్లా వెలుతురు మార్చి 15:**
జగిత్యాల జిల్లా మల్యాల మండల పర్యటనలో భాగంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున రూ.1 కోటి 2 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు సిసీ రోడ్లను పరిశీలించారు. మండలంలోని బల్వంతాపూర్ లో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున స్థానికులు, బీజేపీ కార్యకర్తలు అక్కడికి తరలివచ్చారు. సంజయ్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీజేపీ కార్యకర్తలతో కలిసి లంబాడీపల్లికి వెళ్లారు. అక్కడ పోలీసు వందనం స్వీకరించిన బండి సంజయ్ అనంతరం స్థానికులతో కలిసి బీజేపీ కార్యకర్త నివాసంలో భోజనం చేశారు. అంతకుముందు బండి సంజయ్ గంగాధర మండలంలో పర్యటించారు. రూ.1 కోటి 21 లక్షల రూపాయల వ్యయంతో మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. అందులో భాగంగా ఉప్పర మల్యాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, స్థానికులు సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. మరోవైపు తిరుగు ప్రయాణంలో ముత్యంపేట కు చేరుకున్న బండి సంజయ్ అక్కడ హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ కార్యకర్త నివాసానికి వెళ్లి స్థానికులతో కొద్దిసేపు ముచ్చటించారు.

## హైపర్‌లూప్ ట్రైన్ రాబోతుంది

- బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్
- ప్రయోగాత్మక దశలో ప్రాజెక్టు



**న్యూఢిల్లీ, మార్చి15( వెలుతురు):** భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్ట్‌ను సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు. చైన్నై ఐఐటీ ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వినీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధన్యాతను ఇస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది.

# స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ఆధ్వర్యంలో ఎయిడ్స్ పైన కళాజాత ప్రోగ్రాం

### - ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఉప్పలయ్య



**మెదక్ జిల్లా వెలుతురు మార్చి 15:**
స్కోప్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టులో భాగంగా శృతి కళాబృందం ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణకు అవసరమైన సమాచారము పరిజ్ఞానము నైపుణ్యాలతో ప్రమాదకరమైన ప్రవర్తన గల వ్యక్తులు మరియు వ్యాప్తి అవకాశాలు ఉన్న స్త్రీ పురుషుల దగ్గరకు వెళ్లి వారిలో ప్రమాదకర ప్రవర్తనలను తగ్గించడము ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశము హెచ్ఐవి వ్యాపించే మార్గాలు 1)అరక్షిత లైంగిక సంబంధాలు, 2) కలుషిత సూదులు మరియు సిరంజులు, 3) కలుషిత రక్త మార్పిడి, 4)హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు. హెచ్ఐవి ఈ విధంగా వ్యాపించదు హెచ్ఐవి సోకిన వారితో కలిసి భోజనం చేయడం వల్ల హెచ్ఐవి సోకిన వారితో కలిసి జీవించడం వల్ల దోమకాటు మరియు మరుగుదొడ్ల వల్ల వ్యాపించదు.



సుఖ వ్యాధుల లక్షణాలు.. యోని నుండి స్రావణ (తెల్లబట్ట )పొత్తి కడుపులో నొప్పి (ఆడవారిలో) జననాంగం ప్రదేశంలో పొక్కులు పుల్లు గడ్డలు జననాంగం ప్రదేశాలలో దురద నొప్పి లేదా మంట పురుషాంగం నుండి స్రావణము లేదా చీము కారుట మరియు వాపు ఉచిత చికిత్సకు దగ్గరలో గల సురక్షిత క్లినిక్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి నివారించవచ్చును హెచ్ఐవి సోకిన వ్యక్తికి ఏ ఆర్ టి సేవలు అందుబాటులో ఉన్నవి హెచ్ఐవి తో జీవించవచ్చు ఆరోగ్యంగా ఉండవచ్చు ఏఆర్టి మందులు క్రమం తప్పకుండా జీవితకాలం వాడాలి ఏ ఆర్ టి మందులతో జీవితకాలం పొడిగించవచ్చు మరియు ఏ ఆర్ టి మందుల వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఏ ఆర్ టి మందులు ఉపయోగించి హెచ్ఐవి సోకినవారు క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిడిపూర్ పరీక్షలు చేయించుకోవాలి మరియు సంవత్సరం ఒకసారి వైరల్ లోడు చేయించుకోవాలి. అని శృతి కల బృందం సభ్యులు స్కోప్ లింక్ వర్కర్ స్కీం ద్వారా పనిచేస్తున్న గ్రామాలలో కళరూపాల ద్వారా ఆటపాటల ద్వారా గొల్ల సుద్దుల ద్వారా వివిధ అంశాల పైన క్షుణ్ణంగా వివరించటం జరుగుతున్నది. కళాజాత చేసే గ్రామాలలో ఉదయము సాయంత్రము గ్రామ కూడళ్లలో ఐఇసి మెటీరియల్ ద్వారా ప్రజలకు అందించి ఎలా వస్తది ఎలా రాదు అని వివరించడం జరుగుతున్నది ఈ కార్యక్రమములో సూపర్వైజర్లు నగేష్ కుమార్, జ్యోతి, లింకు వర్కర్లు లక్ష్మి సుజాత, హమీదు లావణ్య అనూష నవనీత గ్రామ కార్యదర్శులు, శృతి కళకారులు, శేఖర్చారి, రమేష్, భాను, భూమయ్య, లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు గ్రామ లింకు వర్కర్ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి మెదక్ జిల్లాలో 100 గ్రామాలలో పనిచేయడం జరుగుతున్నది ఈ గ్రామాలలో లింక్ వర్కర్ ప్రతి వారంలో ఒకసారి వెళ్లి గ్రామంలో ఉండబడినటువంటి హెచ్ఐవి బారిన పడడానికి అవకాశం ఉన్న వారందరికీ కండోమ్ డిస్ట్రిబ్యూషన్ చేసి వారిని ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు చేయించి వారి ఆరోగ్యంగా ఉండడానికి పాటుపడుతున్నారు

# డ్రగ్స్ విక్రయాలు ఆందోళన కలిగిస్తున్నాయి

- వాటిపై ఉక్కుపాదం మోపాలి
- ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ నివ్వాలి
- డ్రగ్స్ దందా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- భేటీ బచావో భేటీ పడావో అద్భుత ఫలితాలనిస్తోంది
- అమ్మాయి పుడితే భారం కాదు...భరోసా
- మహిళాభ్యున్నతికి మోదీ అమలు చేస్తున్న కార్యక్రమాలు భేష్...
- కరీంనగర్ లో టెన్త్ విద్యార్థినులందరికీ సైకిళ్ల అందజేస్తా
- ప్రభుత్వ హాస్టళ్లలో వాషింగ్ మెషిన్లు అందజేస్తా
- కరీంనగర్"బేటీ బచావో బేటీ పఢావో" కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు...





**కరీంనగర్ వెలుతురు మార్చి 15:**
డ్రగ్స్ విక్రయాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ద్వారా డ్రగ్స్ ను విక్రయిస్తూ దందా కొనసాగిస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపాలని పోలీసులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు.

"బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కరీంనగర్ లోని టీఎన్జీవో హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ఆలం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ఏమన్నారంటే....

ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లని రక్షించండి అనే నినాదంతో ప్రధానమంత్రి మోదీ 2015లో ప్రారంభించారు. గతంలో ఆడపిల్ల అంటే భారమని భావించే పరిస్థితుల నుండి ఆడపిల్ల అంటే భరోసా అని భావించే స్థాయికి తీసుకొచ్చిన ఘనత మోదీదే. ఆడపిల్ల పుడితే 'భేటీ జన్మోత్సవ్' పేరుతో పండుగలా సంబురాలు జరుపుకుంటున్నాం. ఆడపిల్ల పుడితే 'సెల్ఫీ విత్ డాటర్స్' వంటి కార్యక్రమాలతో ప్రచారం చేస్తున్నం. అమ్మాయిలు లేని ఇల్లు శోభనివ్వదు. ఏ మాత్రం కళ లేనిదిగా ఉంటుంది. విద్య, ఉద్యోగాల్లో అమ్మాయిలు పోటీ పడుతున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇందుకు నిదర్శనం. అద్భుతంగా పనిచేస్తున్నారు. ఈరోజు కలెక్టర్ ఆధ్వర్యంలో 100 మందికి సైకిళ్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. అట్లాగే 9వ తరగతి నుండి 10 వ తరగతికి వెళ్లే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులందరికీ ఎంపీ లాడ్స్ నిధులతో సైకిళ్లు అందిస్తా. అట్లాగే ప్రతి హాస్టల్ కు సీఎస్సార్ ఫండ్స్ తో వాషింగ్ మిషన్స్ కు అందజేస్తా. సీఎస్సార్ ఫండ్స్ లేదా ఎంపీ లాడ్స్ తో కరీంనగర్ స్పోర్ట్ స్కూల్ లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు క్రుషి చేస్తా...

మోదీ తీసుకున్న నిర్ణయాలవల్ల అమ్మాయిల రక్షణతోపాటు మహిళా అభ్యున్నతి విషయంలో అద్భుతమైన ఫలితాలొచ్చాయి. లింగ వివక్షను కఠినంగా అణిచివేయగలిగినం. మిషన్ ఇంద్రధనుష్ పథకాన్ని తీసుకొచ్చి గర్భిణీ స్త్రీలను ఆరోగ్యంగా ఉంచుతున్నం. గర్భిణీ స్త్రీలు, పుట్టబోయే పిల్లలకు పూర్తి రోగనిరోధక శక్తిని అందించేందుకు సకాలంలో అన్నిరకాల టీకాలు వేయిస్తూ మాతా, శిశు మరణాలను రేటును గణనీయంగా తగ్గించినం. అట్లాగే ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం తీసుకొచ్చి గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు 5 నుండి 6 వేల రూపాయల చొప్పున 3 విడతలుగా ఆర్థిక సాయం అందిస్తున్నం.

కిషోరి శక్తి యోజన పథకం ద్వారా 11-18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు విద్య, వైద్యం అందిస్తున్నం. ముద్ర యోజన పేరుతో ఆడపిల్లలకు పెద్ద ఎత్తున రుణాలిస్తున్నం. ఆడపిల్లల పట్ల హేళనగా వ్యహరిస్తే కఠిన చర్యలూ







తీసుకుంటున్నాం.

బాధాకరమైన విషయం ఏందంటే....కొన్ని కళాశాలలు డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. ఇయాళ గల్లీ గల్లీలో చిన్న పిల్లల ద్వారా డ్రగ్స్ ను విక్రయిస్తున్నారు. దీనివల్ల సమాజంలో అనర్ధాలు జరిగే ప్రమాముంది. ఈ విషయంలో పాలకులు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నివ్వాలి. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలి. ఎంతటి వారినైనా సరే కఠినంగా వ్యవహరించేలా అధికారాలివ్వాలి. దయచేసి రాజకీయ కోణంతో ఆలోచించకుండా డ్రగ్స్ రహిత సమాజంగా మార్చాలని కోరుతున్నా. డ్రగ్స్ దందా చేసే వాళ్లతోపాటు మీడియేటర్స్ పైనా ఉక్కుపాదం మోపాలి.

# గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం

- తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):**

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):**

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం, ఇక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, తన జనగామ నియోజకవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో మొత్తం 127 గ్రామాలు ఉన్నాయని, ఆ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు. తన నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో అయినా సరే 100 శాతం రుణమాఫీ జరిగినట్లుగా ప్రభుత్వం నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి శపథం చేశారు. అంతేకాదు తాను తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. వంద శాతం రుణమాఫీ చేశామని అబద్ధాలు చెప్పకుండా.. ఇంకా రుణాలు మాఫీ కాని రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో 2 లక్షల డ్రాపౌట్స్ నమోదయ్యాయని చెప్పారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

# బాల్కొండలో రైతులకు రుణమాఫీ కాలేదు : వేముల



**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):**

తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతోంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రంలో ఎక్కడా పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని, లెక్కలతో సహా వెల్లడిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం అంశాన్ని భట్టి ప్రస్తావించారు. బాల్కొండలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యిందన్నారు. దీనిపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే కేవలం 20 వేల మందికే రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఇంకా 31 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అంతేగాక బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పటి కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువగా ఉందని విమర్శించారు. నేను చెప్పింది అవాస్తవమైతే చర్చకు ఇచ్చే సమాధానంలో ఆ విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు. రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరును వేముల ఎద్దేవా చేశారు. మేం ఏం చేశామనేది గతమని, మీరేం చేస్తున్నారో చెబుతుంటే మా మీద ఏడవడం దేనికని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయ్యిందని, 17 నెలలుగా మా మీద ఏడుస్తూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు ఏడుస్తారని..? వ్యంగ్యంగా ప్రశ్నించారు.

# భారీగా పెరిగిన భూముల రేట్లు



**వరంగల్, మార్చి 15, ( వెలుతురు)**

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం. మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి. మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

# సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం...

## వ్యూహాల్లో గులాబీ నేతలు

**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది. జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. ముమ్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే



పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ఎస్‌కు మింగుడు పడని విషయం. అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్ నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

# జర్నలిస్టు పేరుతో చేసే ఆరాచకాలు అడ్డుకుంటాం..

**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**

తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నిలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నిలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యర్తలకు తెలిస్తే బట్టలూడదీ రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే...... "పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో





కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ది అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరుదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇది మంచిదా అధ్యక్ష. తెలంగాణ ఇలాంటి సంప్రదాయం ఉందా అధ్యక్ష. తెలంగాణ ఉద్యం పీక్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. వీటిని క్షమించే సమస్య లేదు. చంద్రశేఖర్ రావు వినండి మీ పిల్లలకు చెప్పండి. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్ తరాలకు ఇవ్వదలుచుకోలేదు. ఇక్కడనే ఉప్పుపాతరేయదలుచుకున్నాను. ఎవర్నీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా విమర్శించండి. సరిద్దికోవడానికి సిద్ధంగా ఉన్నాం. గౌరవిస్తాం. దీనిపై చర్చ జరగాలి. జర్నిలిస్టు సంఘాలు కూడా ముందుకు రావాలి. జర్నలిస్టు అనే పదానికి అర్థమేంటో ఇవ్వండి.... ఆలిస్టు కూడా ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వాళ్లు ఇలాంటి తప్పులు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోళ్లు జర్నలిస్టు కాదు. వాళ్లను క్రిమినల్‌గానే చూస్తాం. ఆ క్రిమినల్స్‌ను ఎట్లా జవాలు చెప్పాలో అట్లానే చెబుతాం. ముసుగేసుకొని వస్తే ముసుగు ఊడబీకి బట్టలూడదీసి కొడతాం. తమాషా చేయొద్దు. అన్నిచట్టపరిధిలోనే చేస్తాం. చట్టాని ఎక్కడా దాటబోం. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది. విశృంఖలత్వాన్ని ఆపాలి. తెలంగాణ సమాజానికి చీడపురుగులా మారుతుంది. దాని నియంత్రణకు చట్టం చేద్దాం."

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు



**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**

డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్‌ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం




**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**

బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యే లా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైర వీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది.ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ పీఠంపై కన్నేసిన నేతలు.. ఢిల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం

### - ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**



సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హోటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్దన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ

**మహబూబ్ నగర్, మార్చి 15, ( వెలుతురు)**

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుత టలిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిధిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోలో స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన



సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

# ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా...

**హైదరాబాద్, మార్చి 15, ( వెలుతురు)**

అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు.. రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెనకాడుతున్నారు .. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లేఅసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు..సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడింది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీబాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ .. ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు..రెండవరోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద



తీర్మానం జరిగినా కేసీఆర్ డుమ్మా కొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరపున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్ ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. అయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

# రాములమ్మ దూకుడు షురూ...



**హైదరాబాద్, మార్చి 15, (న్యూస్ పల్స్)**

రాజకీయాల్లో శాశ్వత శత్రవులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

## భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు

**ఖమ్మం, మార్చి 15, ( వెలుతురు)**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పటలేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు.

అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడించారు.రామయ్య బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మార్చి నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్తవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.




# యూనివర్సిటీ సినిమా ప్రివ్యూ కు రావాలని ఉప ముఖ్యమంత్రి ని కోరిన నారాయణ మూర్తి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 15:

తను దర్శకత్వం వహించి నటించిన "యూనివర్సిటీ" అనే సినిమా ప్రివ్యూ ప్రత్యేక ప్రదర్శనకు రావాలని పీపుల్స్ స్టార్ నటుడు అర్ నారాయణ మూర్తి శనివారం నాడు అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను కలిసి ఆహ్వానించారు.కోచింగ్ కేంద్రాల దోపిడీ, ఉద్యోగ నియామక పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారాల ఇతివృత్తంతో ఈ సందేశాత్మక చిత్రాన్ని నిర్మించినట్టు నారాయణమూర్తి మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరు అవుతామనీ వారు తెలిపి నారాయణ మూర్తి సినిమా మంచిగా ఆడాలని వారు కోరారు,



## కార్ రేసింగ్ ట్రాక్ వద్ద శోభిత, నాగచైతన్య క్యూట్ ఫొటోలు

ప్రస్తుతం టాలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నాగ చైతన్య, శోభిత జంట ఒకటి.సమంత నుండి విడిపోయాక నాగ చైతన్య కొన్ని నెలల పాటు శోభితతో ప్రేమాయణం నడిపి గత ఏడాది వివాహం చేసుకున్నాడు. ఇక పెళ్ళైనప్పటి నుండి వీరిద్దరు చాలా సరదాగా గడుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ రోల్ పోషించే శోభిత ఎప్పటికప్పుడు వాటికి సంబంధిచిన ఫోటోస్ షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఈ జంట ఆమ్‌స్టర్‌డామ్ , మెక్సికోలలో వీధి వీధి తిరుగుతూ సరదాగా ఎంజాయ్ చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ నుండి సాయంత్రం వరకు ఎలా గడిపారో ఫోటోల ద్వారా తన అభిమానులకు తెలియజేసింది. అయితే తాజాగా ఈ జంట రేసింగ్ ట్రాక్‌పై సందడి చేసింది.తండేల్ సక్సెస్ తర్వాత నాగచైతన్య, శోభిత దంపతులు హాలిడే ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే కార్ రేసింగ్ ట్రాక్ వద్ద తమ దేను సరదాగా గడిపారు.చై, శోభిత కలిసి రేసింగ్ ట్రాక్‌లో గడిపిన క్షణాలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కాగా, చైతన్యకి రేసింగ్ అంటే చాలా ఇష్టం . అందుకే శోభితను సైతం అక్కడకు తీసుకెళ్లారు. ఆమెతో సరాదాగా రేసింగ్ కారు నడిపారు. అంతే కాదండోయ్.. నాగ చైతన్య తనకు ఇష్టమైన రేసింగ్ కారులో శోభితను కూర్చోబెట్టి ఫోటోలు దిగగా, ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవలే ఈ కపుల్ యూరప్ ట్రిప్ ఎంజాయ్ చేశారు. గతేడాది డిసెంబర్ 4న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో శోభిత మెడలో మూడు ముళ్లు వేశాడు నాగ చైతన్య. ఓ ఇంటర్వ్యూలో ఆమెతో జీవితాన్ని పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని.. తనతో అన్ని విషయాలు పంచుకుంటానని, ఎప్పుడైనా కన్‌ఫ్యూజ్ అయితే వెంటనే ఆమె సలహా తీసుకుంటానని నాగ చైతన్య స్పష్టం చేశారు. తండేల్ సక్సెస్ జోష్ లో ఉన్న నాగ చైతన్య ఇప్పుడు చాలా జోష్‌తో కనిపిస్తున్నారు. భార్య శోభితని తీసుకొని పలు ప్రాంతాలకి తిరుగుతున్నాడు. ఈ కొత్త జంటను ఇలా చూసి అక్కినేని ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. క్యూట్ కపుల్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.



## ఆ ఇద్దరు నిర్మాతలకు హ్యాండించిన సన్నిడియోల్

బాలీవుడ్‌లో ఏ హీరో కు ఎప్పుడు టైమ్ వస్తుందో చెప్పడం కష్టం. అగ్ర కథానాయకులుగా రాణించిన వారు... ఒక్కసారిగా తెర మాటుకు వెళ్ళిపోతుంటారు. 'ఇక ఈ హీరో పని అయిపోయింది' అనుకున్న సమయంలో సీనియర్ హీరోలు ఊహించని విజయంతో తెర మీదకు వస్తున్నారు. ప్రస్తుతం సన్నీ డియోల్ పరిస్థితి ఇదే. సన్నీ డియోల్ కు ఇక విజయం దక్కడం కష్టమని అంతా అనుకుంటున్న టైమ్ లో 'గదర్ –2' సినిమాతో అమాంతంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరి 'సన్నీ ఈజ్ బ్యాక్' అనిపించుకున్నాడు. అయితే 'గదర్ –2' సక్సెస్ తర్వాత సన్నీ డియోల్ ప్రాధాన్యతలు మారిపోయాంటూ కొందరు వాపోతున్నారు. 'గదర్ –2' చిత్రానికి ముందు సన్నీ కొన్ని సినిమాలు అంగీకరించాడు. అందులో ఒకటి 'సూర్య'. ఇది మలయాళ చిత్రం 'జోసఫ్'కు రీమేక్. కమల్ ముకుత్ నిర్మిస్తున్న ఈ సినిమా దాదాపు ఎనభై శాతం షూటింగ్ అయిపోయింది. కానీ నిర్మాణపరంగా జరిగిన జాప్యంతో ఈ మూవీ వెనక్కి వెళ్ళిపోయి 'గదర్ –2' ముందు కొచ్చింది. 'గదర్ –2' తర్వాత 'సూర్య' ను పూర్తి చేస్తానని సన్నీ చాలా సార్లు చెప్పారు. కారణాలు ఏవైనా... అది మాత్రం జరగలేదు. విశేషం ఏమంటే మలయాళ చిత్రం 'జోసఫ్' ను తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ రీమేక్ చేశారు. తెలుగులో దీనిని 'శేఖర్' పేరుతో రాజశేఖర్ రీమేక్ చేయగా, జీవిత డైరెక్ట్ చేసింది. బట్.. మూవీ ఇక్కడ పరాజయం పాలైంది. సన్నీ డియోల్ పక్కన పెట్టిన మరో ప్రాజెక్ట్ 'బాప్'. ఈ సినిమా కూడా 'గదర్ –2' కంటే ముందుదే! సహజంగా ఏ హీరో నటించిన సినిమా అయినా విడుదలై ఘన విజయం సాధించగానే అతను నటించిన చిత్రాలు పాతవి ఆగిపోయి ఉంటే... ఓ ఊపులో అవీ జనం ముందుకు వచ్చేస్తుంటాయి. కానీ సన్నీ డియోల్ విషయంలో మాత్రం అలా జరగడం లేదు. 'బాప్' సినిమాలో సన్నీ తో పాటు సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, మిథున్ చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిపోయిందని, ఈ సీనియర్ స్టార్స్ కాంబోలో కొన్ని సన్నివేశాలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందని దర్శకుడు అహ్మాద్ ఖాన్ చెబుతున్నాడు. కానీ సన్నీ డేట్స్ కేటాయించక పోవడం వల్లే జాప్యం జరుగుతోందని ఆయన వాపోతున్నాడు.

## నటి హనీ రోజ్ పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా





నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇంస్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హాని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.


## ఆమెలో నాకు అదే నచ్చింది

### కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్





బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమిర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమిర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. 'నన్ను ప్రశాంతంగా ఉంచే, నాకు పీస్ ను ఇచ్చే భాగస్వామి కోసం నేను వెతుకుతున్నాను.' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్ , గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కాదు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు. గౌరి బెంగళూరులో పెరిగింది. అతను సౌత్ సినిమాల అభిమాని. ఆమె పెద్దగా హిందీ సినిమాలు చూడలేదు. గౌరీ ఏడాది క్రితం ఆమీర్ నటించిన 'దిల్ చాహ్తే హై', 'లగాన్' సినిమాలు చూసిందట. ఇక ఆమీర్ ఖాన్ మార్చి 14, 1965న జన్మించాడు. అదేవిధంగా, గౌరి ఆగస్టు 21, 1978న జన్మించింది. ఇద్దరి మధ్య దాదాపు 14 సంవత్సరాలగ్యాప్ ఉంది. ఈ విషయం గురించి బాలీవుడ్ లో చాలా చర్చ జరుగుతోంది.




## రాబిన్‌హుడ్ చిత్రంలో డేవిడ్‌వార్నర్ ఫస్ట్‌లుక్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబిన్‌హుడ్ చిత్రంలోని వార్నర్ ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇవాళ విడుదల చేసింది. 'బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు స్వాగతం' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతోంది. భీష్మ సినిమా తర్వాత నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల కథానాయిక. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ తగ్గరపడుతుండటంతో వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇక ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని వెంకీ కుడుముల ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


## పవన్‌కళ్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన ప్రకాశ్‌రాజ్

జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పలు విషయాల గురించి మాట్లాడారు. ఈ క్రమం లోనే తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు. అంతేకాదు తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రంలో అయిన ముస్లింలు అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దని అనలేదు. హిందువులు మాత్రం దేవాలయాలలో సంస్కృత మంత్రాలు చదవొద్దని చెబుతుంటారు. ముస్లింలని చూసి హిందువులు చాలా నేర్చుకోవాలి. రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా అన్నారు పవన్ కళ్యాణ్. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయకండి. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం అని పవన్ అన్నారు. అయితే



పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకి ప్రకాశ్ రాజ్ తనదైన శైలిలో స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి', అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, ' స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం', అని పవన్ కళ్యాణ్ గారికి 'ఎవరైనా చెప్పండి ప్లీజ్' అంటూ ప్రకాష్ రాజ్ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ గతంలో కూడా పవన్ కళ్యాణ్‌కి కౌంటర్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూ వ్యవహారం, సనాతన ధర్మం విషయంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ప్రకాశ్ రాజ్ పంచ్ లు ఇచ్చాడు. ఇక తాజాగా హిందీ భాష అంశంపై చేసిన వ్యాఖ్యలకు కూడా జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాష్ రాజ్ కౌంటర్ ఇచ్చారు.

## నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ




**అమరావతి, మార్చి 15, (వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకి సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పనులు ఆగిపోయాయి. అప్పటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రస్తావన తీసుకురావడంతో రాజధాని నిర్మాణానికి అడుగులు పడలేదు. చివరికి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ రాజధానిగా అమరావతినే నిర్ణయించారు. దీంతో అక్కడ పనులు పునఃప్రారంభమయ్యాయి. అమరావతికి పునాది రాయి వేసింది మోదీ అని తర్వాత దశల్లో కూడా ఆయన సహాకరం, ఆశీస్సులతోనే నిర్మాణాలు పూర్తి అవుతాయని అసెంబ్లీలోనే ప్రకటించారు. నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్ట సంస్థలకు పనులు అప్పగించే ప్రక్రియకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం టెండర్లు దక్కించుకున్న సంస్థలకు పనులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. వారికి లెటర్లు పంపిస్తారు. అనంతరం అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.


## ఖజానా నిల్.. బిల్లులు ఫుల్..

**విజయవాడ, మార్చి 15, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు. సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు. గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు. బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళ్లుగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది. ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని, ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

# కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

- బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను
- కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం
- కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలి
- కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి..
- మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం
- రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధం
- ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాం
- ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం
- రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..
- 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది
- 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం
- బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారు
- అందుకే బతుకమ్మ చీరలను రద్దు చేశాం
- రోజా రొయ్యల పులుసు తినలేదా కేసీఆర్..
- 15నెలల్లో రెండుసార్లు హాజరు
- 57లక్షల జీతం మాత్రం జమ
- కేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్
- గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం
- గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,మార్చి15( వెలుతురు):**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఅరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను %ా% 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు%ా% ఏకవచనంతో సంభోదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సిందీ అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో మహిళలు ఇంటిబిడ్డగా తనను చూసుకుంటున్నారని అన్నారు. ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాలని ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. "రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది. స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యత మహిళా సంఘాకు ఇచ్చాం. 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చాము." అనితెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని వెల్లడించారు. కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని వివరించారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నేను ఏదైనా తప్పు చేస్తే .. కేసీఆర్, బీఆర్ఎస్ క్షమాపణ చెప్పేందుకు నేను రెడీ అన్నారు. మీరు స్టేచర్ గురించి మాట్లాడుతున్నారు.. మీకు స్టేట్ ఫ్యూచర్ అవసరం లేదున్నట్టు ప్రవర్తిస్తున్నారు. మార్చురీ అనే పదం %దీ=ా% పార్టీని అన్నాను...కెసిఆర్ ను కాదు అని స్పష్టం చేశారు. కెసిఆర్ కుర్చీని నాలుగుకోట్ల మంది గుంజుకుని నాకు ఇచ్చారు.. ఇప్పుడు కెసిఆర్ తో ఉందేమిటి? కెసిఆర్ ఎల్లప్పుడు ఆయుర్ అనారోగ్యాలతో ఉండాలని రేవంత్ ఆకాక్షించారు. నిండు నూరేళ్లు కెసిఆర్ ప్రతిపక్షంలో ఉండాలి. నేను ఇక్కడే ఉండాలి. అప్పట్లో ఏపీ మినిస్టర్ రోజా చేసిన రొయ్యల పులుసు తిన్నది కెసిఆర్ కాదా? రాయలసీమ లను రత్నాల సీమ చేసింది కెసిఆర్ కాదా ? రొయ్యల పులుసు తిని.. పాలమూరు ఎంపీగా చేసిన మాకు ఎండబెడతావా? ఇదా మీ.. నీతి జాతి.? కమిషన్ లకు అమ్ముడుపోకుండా జూరాల నుండి కృష్ణా నీళ్లు తీసుకుంటే%ా% ఇప్పుడు ఏపీ మన ముందు మోకరిల్లేదన్నారు. మొత్తంగా తెలంగాణను అందినకాడికి దోచుకొన్న తండ్రి, కొడుకు,అల్లుడు లు పైశాచికానందం పడుతున్నారు. రాష్ట్రంలో విషాదం అయ్యితే చాలు వారు అంతులేని ఆనంద పడుతున్నారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అ÷-దదె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఎ÷-లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్టేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్ల జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు.

గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.

మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

## రన్యారావు సవతి తండ్రి రామచంద్రకు చిక్కులు

### బలవంతపు సెలవుపై పంపించిన ప్రభుత్వం

**బెంగళూరు,మార్చి15( వెలుతురు):**

బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు సవతి తండ్రి, సీనియర్ పోలీసులు అధికారి కె.రామచంద్రావు చిక్కుల్లో పడినట్టే కనిపిస్తోంది. కర్ణాటక స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీరించింది. తక్షణం ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఆయనను కంపల్సరీ లీవుపై పంపడం వెనుక కారణాలు ఏమిటనేవి వెంటనే తెలియలేదు. ఈ నెల ప్రారంభంలో రన్యారావు దుబాయి నుంచి బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకోగానే డీఆర్ఐ అధికారులు ఇటీవల అడ్డుకుని, అక్రమంగా తీసుకువస్తున్న 14.8 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాను దుబాయ్, అమెరికా, యూరప్ దేశాల్లో పలుమార్లు పర్యటించినట్టు డీఆర్ఐ విచారణలో తొలుత అంగీకరించిన రెన్యారావు.. తనను అక్రమంగా ఇరికించారని, తాను అమాయకురాలినని చెప్పారు. ఈ నేపథ్యంలో డీఐర్ఐ సమాచారంతో సీబీఐ సైతం దర్యాప్తు బృందాన్ని బెంగళూరు పంపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు, సిబ్బంది ఎవరైనా రన్యారావుకు సహకరించారా అనే కోణం నుంచే కాకుండా, డీజీపీ కె.రామచంద్రరావు ప్రమేయంపై కూడా దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్నాయి. కాగా, రన్యారావు అరెస్టు వెలుగుచూసిన వెంటనే దీనిపై రామచంద్రరావు స్పందించారు. తనకు కూడా మీడియా వార్తలు చూసిన తర్వాతే అరెస్టు విషయం తెలిసిందని, తాను కూడా అందరిలాగానే దిగ్భాం÷-రతికి గురయ్యానని చెప్పారు. రన్యారావు తమతో ఉండటంలేదని, తన భర్తతో వేరేగా ఉంటోందని, వారి మధ్య ఏదైనా కుటుంబ సమస్యలు ఉండవచ్చని అన్నారు. అంతకుమించి చెప్పేదేమీ లేదన్నారు. ఈ క్రమంలోనే రామచంద్రరావుపై వినిపిస్తు?న్న ఆరోపణలపై విచారణకు ఒక అధికారిని కూడా కర్ణాటక ప్రభుత్వం నియమించింది. తాజాగా, ఆయనను 'కంపల్సరీ లీవు'పై వెళ్లాలనే ఆదేశాలు జారీ అయినట్టు ప్రభుత్వం తెలిపింది. రామచంద్రరావు ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను అడిషనల్ డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రిక్రూట్‌మెంట్) కెవీ శరత్ చంద్రకు అప్పగించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com